# హెల్త్ సబ్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పోచారం






బాన్సువాడ బతుకమ్మ : బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే పోచారం, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం భవనం, ఆరోగ్య ఉప కేంద్రం ( హెల్త్ సబ్ సెంటర్ ) ను ప్రారంభించరు.అనంతరం పోతంగల్ మండల కేంద్రంలో, కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు తొందరపడి దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధర పొందాలి.

ప్రభుత్వ మద్దతు ధర ఎ గ్రేడ్ క్వింటాలుకు రూ 2389/- బీ గ్రేడ్ క్వింటాలుకు రూ 2369/-

అనంతరం కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోతంగల్, కోటగిరి మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు

## భవిష్యత్ ప్రమాణాలకు అనుగుణంగా

# నూతన రెనాల్ట్ డస్టర్ ప్రారంభం

### ఐదు వెరియంట్‌లలో అందుబాటులోకి

### సెవెన్ ఇయర్స్ రేనాల్ట్ ఫారెవర్ వారంటీతో

### పీ పీ ఎస్ మోటార్స్ ఎం. డీ రాజీవ్ సంఘ్వి

నిజామాబాద్ ప్రతినిధి, బతుకమ్మ :బలమైన నిర్మాణంతో సమర్థత,భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అసలైన ఎస్ యు వి ఆకృతి సెగ్మెంట్లో అదునాతన రేనాల్ట్ గ్రూప్ మడ్యూలర్ ఫ్లాట్ఫామ్ పై నిర్మించిన సరికొత్త రేనాల్ట్ డస్టర్ ను పీ పీ ఎస్ మోటార్స్ లో ప్రారంభించినట్లు పీ పీ ఎస్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ సంగ్వి తెలిపారు. సౌకర్యవంతమైన సబ్‌స్క్రిప్షన్ ఎంపికలు, ఏడు ఏళ్ల రెనాల్ట్ ఫారెవర్ వారంటీతో ఈ వెరియంట్ ను శనివారం నిజామాబాద్ పట్టణ శివారు బర్ధిపూర్ లో గల పీ పీ ఎస్ మోటార్స్ లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ రిటైల్ సమూహాల్లో ఒకటైన పీపీఎస్ మోటార్స్, నేడు నిజామాబాద్‌లో సరికొత్త రెనాల్ట్ డస్టర్‌ను ప్రారంభించిందని, టర్బో పెట్రోల్ వేరియంట్ ధరలు రూ. 10.49 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుండగా, దేశవ్యాప్తంగా వాహనాల డిస్పాచ్‌లు ప్రారంభమయ్యాయన్నారు. రెనాల్ట్ ఇండియా డిపార్చర్ కోణాలు, అధిక గ్రౌండ్ క్లియరెన్స్ వంటి లక్షణాలు ఆఫ్-రోడ్ సామర్థ్యాన్ని బలపరుస్తూ, రోజువారీ వినియోగానికి అనుకూలంగా ఉంటాయన్నారు. ఈ ఏడాది అత్యంత ఆసక్తిగా ఎదురుచూసిన SUV లాంచ్‌లలో రెనాల్ట్ డస్టర్ ఒకటని, ఇది తన పాత మోడల్ వారసత్వాన్ని కొనసాగిస్తూ, పనితీరు, ఉపయోగకరతతో సెగ్మెంట్‌ను కొత్త స్థాయికి తీసుకెళ్లిందన్నారు. కొత్త డస్టర్ ఉత్తమ సెగ్మెంట్ సామర్థ్యాలు, అధునాతన గూగుల్ ఆటోమోటివ్ సర్వీసులు, ఆధునిక డిస్ప్లే ఫీచర్లతో, ఎస్యువి అభిమానులకు ఆకర్షణీయంగా మారిందని, ఇప్పటికే మంచి ప్రీ-బుకింగ్స్ రావడంతో, పీపీఎస్ రెనాల్ట్ ఈ సెగ్మెంట్‌లో తన స్థానం మరింత బలోపేతం అవుతుందని విశ్వసిస్తోందన్నారు. కొత్త రెనాల్ట్ డస్టర్ శక్తివంతమైన పనితీరుతో పాటు ఉత్తమ రైడ్, హ్యాండ్లింగ్‌ను అందిస్తుందని, ఇది భారతీయ రహదారి పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేకంగా రూపొందించబడి, పరీక్షించబడిందన్నారు. టర్బో టీ సీ ఈ 160 ఇంజిన్, 163 పీ ఎస్ పవర్ , 280 ఎన్ ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుందని, ఇది 6-స్పీడ్ వెట్-క్లచ్ డీసీటీ, 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో అందుబాటులో ఉంటుందన్నారు. వాహన డైనమిక్స్ ను ఐ డీ ఐ ఏ డీ ఎ సంస్థ ద్వారా రైడ్, హ్యాండ్లింగ్, స్టీరింగ్, బ్రేకింగ్ పనితీరుల పరంగా ధృవీకరించబడిందన్నారు . వివిధ రహదారి పరిస్థితుల్లో స్థిరత్వం, సౌకర్యం, నమ్మకాన్ని అందించేందుకు చాసిస్‌ను ట్యూన్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సరికొత్త డస్టర్ ఐదు వేరియంట్లలో అందుబాటులో ఉందని, ఆథెంటిక్, ఎవల్యూషన్, టెక్నో, టెక్నో ప్లస్, ఐకానిక్ లని, ముఖ్య ఫీచర్లలో ఫుల్ ఎల్ ఇ డీ లైటింగ్, గూగుల్ బిల్ట్-ఇన్‌తో ఓపెన్ ఆర్ లింక్, మల్టీమీడియా, పానోరమిక్ సన్‌రూఫ్, ఎలక్ట్రిక్ పవర్డ్ టెయిల్‌గేట్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, డ్యూయల్ జోన్ క్లైమేట్ కంట్రోల్, 17 ఏ డీ ఏ ఎస్ ఫీచర్లు, 360-డిగ్రీ కెమెరా ఉన్నాయన్నారు . అధికారిక రెనాల్ట్ సర్వీస్ సెంటర్లలో నియమిత మెయింటెనెన్స్ చేయించుకునే కస్టమర్లకు 7 ఏళ్ల “రెనాల్ట్ ఫారెవర్” వారంటీతో పాటు సౌకర్యవంతమైన సబ్‌స్క్రిప్షన్ ఎంపికలను కూడా అందిస్తోందని రాజీవ్ సంగ్వి వెల్లడించారు.

E-Tech స్ట్రాంగ్ హైబ్రిడ్ వేరియంట్ 1.8 లీటర్ ఇంజిన్‌తో పాటు 1.4 ఎకౌష్త బ్యాటరీతో వస్తుంది. ఇది నగర పరిస్థితుల్లో 80% వరకు జుఎ డ్రైవింగ్‌ను అందిస్తూ, పనితీరు మరియు ఇంధన సామర్థ్యాన్ని సమతుల్యం చేస్తుంది. ప్రధాన మెట్రో మార్కెట్లలో ప్రీ-బుకింగ్స్ సమయంలో సుమారు 40% మంది కస్టమర్లు హైబ్రిడ్ వేరియంట్‌ను ఎంచుకున్నారు. 2026 సంవత్సరానికి ప్లాన్ చేసిన హైబ్రిడ్ ఉత్పత్తి సామర్థ్యం ఇప్పటికే పూర్తిగా కేటాయించబడిందని, దీపావళి సమయానికి డెలివరీలకు ముందుగా బుకింగ్స్ మళ్లీ ప్రారంభిస్తామని రెనాల్ట్ వెల్లడించింది.




## గుర్తుతెలియని వ్యక్తి మృతి



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :నగరంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (++ఎ) రేకుల షెడ్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. బుధవారం ఉదయం సుమారు 7:40 గంటల సమయంలో ఓ వ్యక్తి నేలపై పడిఉండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.

సమాచారం అందుకున్న వెంటనే పేషెంట్ కేర్ సిబ్బంది ఆ వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరిశీలించగా అప్పటికే అతను మరణించినట్లు నిర్ధారించారు.

మృతుడి వయస్సు సుమారు 40 సంవత్సరాలుగా అంచనా వేస్తున్నారు. అతను ఎరుపు రంగు గీతలతో కూడిన కలర్‌ఫుల్ షర్ట్, బూడిద రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. అతని వేషధారణను బట్టి కూలి పనులు చేసుకునే వ్యక్తిగా భావిస్తున్నారు.

పోలీసులు మృతుడి జేబులను తనిఖీ చేయగా, ప్రభుత్వ ఆసుపత్రిలో తీసుకున్న ఓపీ స్లిప్ లభించింది. అందులో అతని పేరు “గోపి కృష్ణ”, నివాసం అంకాపూర్‌గా నమోదు చేయబడింది.

ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన వన్ టౌన్ పోలీసులు, మృతుడి వివరాలపై మరింత సమాచారం కోసం ప్రజలను కోరుతున్నారు. ఎవరికైనా ఈ వ్యక్తి గురించి సమాచారం తెలిసినచో వన్ టౌన్ పోలీస్ స్టేషన్, నిజామాబాద్‌ను సంప్రదించాలని తెలిపారు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 8712659714

ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్: బి. రఘుపతి

వన్ టౌన్ పోలీస్ స్టేషన్, నిజామాబాద్

## వంట చేసేందుకు ట్యాప్ నీరు వాడుతున్నారా..? అయితే జాగ్రత్త..!

చాలా మంది వంటింట్లో ట్యాప్ నీటిని వాడటం సహజంగా తీసుకుంటారు. పాస్తా మరిగించడానికి, అన్నం, పప్పులు వండడానికి నేరుగా ట్యాప్ నీటినే ఉపయోగిస్తారు. నీరు స్పష్టంగా కనిపిస్తే వంటలో మరిగిస్తే అది సురక్షితమే అనేది సాధారణ అభిప్రాయం. అయితే నిపుణుల ప్రకారం వాస్తవం అంత సులభం కాదు. నీటిని మరిగించడం వల్ల బ్యాక్టీరియా, వైరస్‌లు నశిస్తాయి కానీ ట్యాప్ నీటిలో ఉండే రసాయన కాలుష్యాలను అది పూర్తిగా తొలగించదు. వంటింట్లో ఎక్కువగా నమ్మే ఒక అపోహ ఏమిటంటే, నీటిని మరిగిస్తే అది పూర్తిగా సురక్షితం అవుతుందనేది.

భార లోహాలు, లవణాలు అలాగే ఉంటాయి..

ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా ప్రకారం నీటిని వేడి చేయడం ద్వారా సూక్ష్మజీవులను నశింపజేయవచ్చు. అయితే హెవీ మెటల్స్, లవణాలు వంటి అనేక కాలుష్య పదార్థాలు మరిగించిన తర్వాత కూడా నీటిలోనే ఉంటాయి. అలాంటి నీటిలో సీసం (లెడ్), ఆర్సెనిక్, ఫ్లోరైడ్, నైట్రేట్లు, పరిశ్రమల రసాయనాలు వంటి హానికర పదార్థాలు ఉండే అవకాశం ఉంది. నీటిని మరిగిస్తే అది పూర్తిగా సురక్షితం అవుతుందనే ఒక సాధారణ అపోహ ఉంది. వేడి అనేది బ్యాక్టీరియా, వైరస్‌లను నశింపజేస్తుంది కానీ రసాయన కాలుష్యాలను తొలగించదు. అంటే స్పష్టంగా కనిపించే నీరు, వంటలో మరిగించినప్పటికీ అందులో కరిగి ఉన్న హానికర పదార్థాలు అలాగే ఉండే అవకాశం ఉందని నిపుణులు తెలియజేస్తున్నారు.

సీసం మోతాదు పెరిగే అవకాశం..

ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, కొన్నిసార్లు నీటిని మరిగించడం వల్ల కొన్ని పదార్థాల సాంద్రత (కాన్సన్‌ట్రేషన్) పెరగవచ్చు. నీరు మరిగే సమయంలో కొంత భాగం ఆవిరైపోతుంది కానీ అందులోని రసాయనాలు మిగిలిపోతాయి. దీంతో నీటి పరిమాణం తగ్గిన కొద్దీ అవి మరింత సాంద్రతతో మిగిలిపోతాయి. అమెరికా పర్యావరణ పరిరక్షణ సంస్థ (జుూూ) ప్రకారం వేడి నీరు చల్లని నీటికంటే త్వరగా సీసాన్ని కరిగిస్తుంది, అందువల్ల వేడి నీటిలో సీసం మోతాదు ఎక్కువగా ఉండే అవకాశముంది. ఇటీవల కాలంలో మైక్రోప్లాస్టిక్‌లు కూడా ఒక కొత్త సమస్యగా మారాయి. ఇవి చాలా సూక్ష్మమైన ప్లాస్టిక్ కణాలు, కళ్లకు కనిపించవు. తాగునీటిలో కూడా ఈ మైక్రోప్లాస్టిక్‌లు ఉన్నట్లు అధ్యయనాలు నిరూపిస్తున్నాయి. ఇవి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యంగా ఇవి రుచి లేదా వాసన ద్వారా గుర్తించడం అసాధ్యం.

వంటకు కూడా తాగునీటినే వాడాలి..

అయితే ఒకసారి ట్యాప్ నీటితో వంట చేయడం వల్ల పెద్ద ప్రమాదం జరుగుతుందా అంటే నిపుణులు కాదు అంటున్నారు. ప్రధాన ప్రమాదం దీర్ఘకాలిక వినియోగంలోనే ఉంటుంది. తక్కువ మోతాదులో ఉన్న కాలుష్యాలు పదేపదే శరీరంలోకి వెళ్తే, అవి కాలక్రమేణా శరీరంలో చేరి సమస్యలు కలిగించవచ్చు. సాధారణంగా తాగునీటికి ఫిల్టర్ చేసిన నీటిని ఉపయోగిస్తారు. కానీ వంటకు ఫిల్టర్ చేయని ట్యాప్ నీటినే ఉపయోగిస్తారు. అయితే తాగడానికి శుభ్రపరచిన నీటిని వాడినట్లే వంటలో కూడా అదే విధానాన్ని అనుసరించాలి. ఎందుకంటే వంటలో ఉపయోగించే నీరు కూడా శరీరంలో భాగమే అవుతుంది. ఇప్పటివరకు స్పష్టంగా కనిపించే నీరు, మరిగించడం సరిపోతుందని భావిస్తూ వచ్చారు.